క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా బంజ రాహిల్స్ లయన్స్ క్లబ్, అభయ బంజార సంయుక్తంగా ప్రెసిడెంట్ కెల్లా వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు శ్రీ వివేకానంద కమ్యూనిటీహాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె, బీపీ, షుగర్, పల్స్ పరీక్షలు, కంటి పరీక్షలు చేస్తారు. ఈ శిబిరాన్ని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీహిల్స్, ఆదిత్యనగర్, ప్రశాంత్‌నగర్, రాంనరేష్ నగర్ కాలనీల్లో కోటి 68 లక్షల 10 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, యూజీడీ నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. మొత్తం 9 లక్షల 21వేల రూపాయల చెక్కులను అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ, మిర్యాల రాఘవరావు, జంగంగౌడ్, దొడ్ల రామకృష్ణగౌడ్, జిల్లా గణేష్, ఎండీ ఇబ్రహీం, కాశీనాథ్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలపై చర్చించాలి

బాలానగర్: బాలానగర్‌లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు గురువారం యూనియన్ నాయకురాళ్లు అనిత, సబియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడీ సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాబినెట్ సమావేశాల్లో చర్చించాలన్నారు. 20 ఏళ్లుగా ఆశావర్కర్లు ప్రజలకు సేవలు చేస్తున్నామనన్నారు. ముఖ్యమంత్రి స్పందించి కనీసం నెలకు రూ.18వేల జీతం అందజేయాలన్నారు. అదే విధంగా ప్రమాదబీమా రూ.5లక్షలు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

ఆల్విన్‌కాలనీ: పాపారాయుడు నగర్‌లోని శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వైభవంగా జరిగింఇ. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వారు రాసిన సాయి కోటి పుస్తకాలను ప్రతిష్ఠ వేడుకల్లో ఉంచి పూజలు నిర్వహించారు. బాబాకు పల్లకి సేవ, కాగడ హారతి, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌చౌదరి వెంకట్రావు, వైస్ చైర్మన్ నర్సింగ్ రావు, చౌదరి కిరణ్‌రావు, ప్రెసిడెంట్ తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రావు, కోశాధికారి ప్రభాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీలు జలమయం




ఓల్డ్ బోయిన్‌పల్లి: రెండు రోజులుగా సాయంత్రం సమయంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సమతానగర్ కాలనీలో వరద నీరు వచ్చి చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీంతో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. రోడ్లపై ఎక్కడ గొయ్యిందో.. ఎక్కడ మ్యాన్‌హోల్ ఉందో తెలీక ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

వినాయక చవితి ఉత్సవాలు 11రోజులుగా కనుల పండువగా జరిగాయి. గురువారం గణపయ్యను గంగమ్మ ఒడికి ఊరేగింపుగా భక్తులు తరలించారు. డప్పు చప్పుళ్ల మధ్య గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. నిమజ్జనానికి తరలించే ముందు వినాయక లడ్డూ వేలం పాట సందడిగా జరిగింది. డబ్బుకు వెనుకాడకుండా భక్తులు వేలం పాటలో పాల్గొని గణేశ్ లడ్డను దక్కించుకున్నారు. అనంతరం చిన్నాపెద్ద అనే తేడా లేకుండా అందరూ నృత్యాలు చేస్తూ సంతోషంగా వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. వెళ్లి రా గణపయ్య అంటూ వీడ్కోలు పలికారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



కేపీహెచ్‌బీ కాలనీలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ గణనాథుడి పూజలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, నాయకులు ప్రేమకుమార్, శేషనాయుడు, రమేష్ నాయుడు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు డా. కొరదాల నరేష్



వినాయక శోభా యాత్రలో పాల్గొన్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు



జనతానగర్ వినాయకుడి నిమజ్జనంలో అసోసియేషన్ సభ్యులు



వినాయక శోభ యాత్రలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



భారీ వినాయకుడి ర్యాలీలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్



శ్రీవివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానంలో పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్



ఎడ్ల బండి ఆకారంలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకువచ్చిన భక్తులు



నిమజ్జనంలో డప్పు కళాకారుడి విన్యాసం






కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద వినాయక నిమజ్జన దృశ్యాలు

సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకోవాలి

కూకట్‌పల్లి: గణేశ్ నిమజ్జన శోభాయాత్ర గురువారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం ప్రాంగణం వద్ద వైభవంగా నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతిని గంగమ్మ ఒడికి తరలించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. మన పండగలు, సంస్కృతీ సంప్రదాయాలను సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందుపై ఉందన్నారు. కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి ప్రజలు, పోలీసులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



కూకట్‌పల్లిలో బీజేపీ కార్యాలయం వద్ద మాధవరం కాంతారావు



సున్నం చెరువు వద్ద వివిధ విభాగాల సిబ్బందిని సన్మానిస్తున్న పద్మావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జావెద్ అలీ



నిమజ్జనానికి గణనాథుడితో వచ్చిన యువతీ యువకుల కోలాహలం

సమన్వయంతో పని చేస్తున్నాం: జెడ్‌సీ మమత



నిమజ్జన ప్రాంతాలను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ వి. మమత, అధికారులు

కూకట్‌పల్లి: వినాయక నిమజ్జనోత్సవంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి. మమత చెరువుల వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిమజ్జన ప్రాంతాల్లో అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. భక్తులు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను నియమించామన్నారు. అదే విధంగా అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకున్నామని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన గాజుల రామారం, అల్వాల్, మూసాపేట సర్కిళ్ల పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను కూడా పరిశీలించారు.

కూకట్‌పల్లి జోన్ పరిధిలో వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న భక్తుల వివరాలు

01. సేవాలాల్‌నగర్ లడ్డూను రూ.8.61లక్షలకు కృష్ణ దక్కించుకున్నారు. అదే విధంగా
02. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వినాయక భక్త బృందం లడ్డూ రూ.7.01 లక్షలకు కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఎస్‌కే చౌదరి
03. గాయత్రినగర్‌లో రూ.4,21,116కు జి.నర్సింగ్
04. భాగ్యనగర్‌కాలనీ పద్మావతి ప్లాజా లడ్డూను రూ.3.71లక్షలకు శ్రీనాథ్, వంశీలు
05. నవయువక యూత్ అసోసియేషన్ లడ్డూను రూ.2.51లక్షలకు దుర్గాప్రసాద్
06. తులసీనగర్‌కాలనీ లడ్డూను రూ.2.05లక్షలకు రియల్ ఎస్టేట్ వ్యాపారి రాఘవ
07. ఆంజనేయనగర్‌లో లడ్డూను రూ.2.05లక్షలకు ఓబుల్ రెడ్డి
08. ప్రగతినగర్ లడ్డూని రూ.1.55లక్షలకు భూమండ్ల అశోక్
09. వెంకట్రావ్‌నగర్‌కాలనీ లడ్డూను రూ.1.26లక్షలకు మాదిరెడ్డి రాంరెడ్డి
10. పటేల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లడ్డూను రూ.1.16లక్షలకు నర్సింగ్
11. జనతానగర్ లడ్డూను రూ.1.16 లక్షలకు నరేష్
12. యువజన సంఘం లడ్డూను రూ.1,11,116కు తూము సాయి
13. సుభాష్‌చంద్రబోస్‌కాలనీ లడ్డూను రూ.1.06లక్షలకు సతీష్‌గౌడ్
14. జింకలవాడ వెల్ఫేర్ లడ్డూను రూ.52,500కు గాంధ్ల శ్రీనివాస్‌గౌడ్














14 రాయల సీమ గ్రాండ్ గణేశ్ లడ్డూను రూ. 2.4 లక్షలకు దక్కించుకున్న నాగన్న

15 హనుమాన్ చౌక్ వీర్‌సావర్కర్ లడ్డూను రూ. 2.4 లక్షలకు దక్కించుకున్న రిషి

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్‌లో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు గురువారం భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లపై వెన్ను చూపకుండా పోరాడారన్నారు. నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీత్‌సింగ్, డా. విశ్వతేజేశ్వరరావు, ఎన్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయీద్ మిస్బా, తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు, సిక్కులు

సమస్యలు లేని నియోజకవర్గం కూకట్‌పల్లి

- పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- 45రోజులుగా కొనసాగి కేపీహెచ్‌బీ డివిజన్‌లో ముగిసిన పాదయాత్ర




కేపీహెచ్‌బీ డివిజన్‌లో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కేపీహెచ్‌బీ డివిజన్‌లో పాదయాత్రకు విచ్చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మంగళహారతితో స్వాగతం పలికిన స్థానిక మహిళ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి గురువారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో 45వ రోజు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రికేటీఆర్ ఎంతో సహకరించారని అన్నారు. నేడు సమస్యలు లేని నియోజకవర్గంగా కూకట్‌పల్లి నిలవబోతోందన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. మరో చిల్డ్రన్ పార్కు ప్రారంభించామని తెలిపారు. రూ.122 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ కోసం శంకుస్థాపన చేశామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో అయినా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసి అభివృద్ధిని ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

మత సామరస్యానికి ప్రతీక మన తెలంగాణ...

ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ గురువారం కావటం, వినాయక నిమజ్జన మహోత్సవం గురువారమే రావటంతో ముస్లింలు పెద్ద మనసు చేసుకొని అక్టోబర్ 1వ తేదీన జరుపుకోవడానికి నిర్ణయం తీసుకోవటం సంతోషకరమైన విషయమని అన్నారు. హిందూ, ముస్లిం అనే బేధం లేకుండా అన్నదమ్ముల్లాగా ఒక సహృద్భావ వాతావరణంలో జీవిస్తున్నామంటే మన రాష్ట్రాన్ని నడిపే ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా హిందువులకు గణేశ్ నిమజ్జన శుభాకాంక్షలు, ముస్లింలకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలియజేశారు.